
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
3 డిసెంబర్ 2025
పేజీలు : 08

# రాజీపడదాం రా !

- నేడే నామినేషన్ ఉపసంహరణ తేదీ
- ఆశ చూపి ఒకరు...సెంటిమెంట్ తో మరొకరు
- పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం కోసం అభ్యర్థులకు తప్పని తిప్పలు



**రేగొండ, డిసెంబర్ 02 (జనం సాక్షి):** తెలంగాణ రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి విడత నామినేషన్ల ఉపసంహరణ బుధవారం ఉండటంతో మండలంలోని గ్రామాల్లో ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమ ప్రత్యర్థులను రాజీపడేయటం కోసం నానా తంటాలు పడుతున్నారు. సెంటిమెంట్ తో తమ పాతబంధాలను గుర్తు చేసుకుంటూ అంతా మనమే మన మధ్య పోటీ ఎందుకు.. రాజీ పడదాం రా..అంటూ ఒకరినొకరు సర్ది చెప్పుకునే ప్రయత్నం కొందరు చేయగా... మరికొందరు నీ రేటెంతో చెప్పు అంటూ డబ్బులు ఆశ చూపుతూ ముందుకు సాగుతున్నారు. రేగొండ మండలంలో సర్పంచ్ నామినేషన్ 138,వార్డు సభ్యులు 515.గోరికొత్తపల్లి మండలం సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తు దారులు 75,వార్డు సభ్యులు దరఖాస్తు 292 గాను దాకలైనట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. ఈ మేరకు పోటీదారుల రాజీ ప్రయత్నాలు పాలించినట్లయితే కొన్ని స్థానాలు ఏకగ్రీవం కాగా మధ్యాహ్నం గం.3 తరువాత పోటీ అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నారు.




# నేటి నుండి మూడో విడత నామినేషన్లు షురూ

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు 3వ విడత షెడ్యూల్ నేడు ప్రకటించి, నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో మూడు విడతలుగా 2వ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహించనున్నామని ఇప్పటికే మొదటి, రెండో విడత ఎన్నికల నిర్వహణకు నామినేషన్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మొదటి విడతకు గత నెల 27న నోటిఫికేషన్ జారీ చేశామని, అందుకు సంబంధించి నామినేషన్లు ఉప సంహరణ 3న సాయంత్రం 3 గంటలతో ముగుస్తుందని, సాయంత్రం 3 గంటల తరువాత పోటీల్లో ఉన్న అభ్యర్థుల తుది జాభితా ప్రకటిస్తారని తెలిపారు. అలాగే 2వ విడత నామినేషన్లు ప్రక్రియ 2న ముగిసినట్లు తెలిపారు. 3వ విడత నామినేషన్లు ప్రక్రియ డిసెంబర్ 3వ తేదీన ఉదయం 10.30 గంటల నుండిప్రారంభం అవుతుందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా 7లో..

# గూడూరు, అయోధ్యపురం ఏజెన్సీ గ్రామాలే..



- హైకోర్ట్ ఆర్డర్ ను ఆదివాసులకు అందజేస్తున్న హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్
- హైకోర్టు అడ్వకేట్ కు ధన్యవాదాలు తెలిపిన తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్

**గూడూరు, డిసెంబర్2 (జనంసాక్షి) :** గూడూరు అయోధ్యపురం ఏజెన్సీ గ్రామాలు కావని గిరిజనేతరులు హైకోర్ట్ లో వేసిన పిటిషన్ సవాల్ చేస్తూ,ఆదివాసీ తుడుందెబ్బ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో హైకోర్టులో వేసిన పిటిషన్ గూ దూరు,అయోధ్యపురం ఏజెన్సీ గ్రామాలే అంటూ గిరిజనేతర్ల పిటిషన్ ను సవాల్ చేస్తూ అడ్వకేట్ చిక్కుడు ప్రభాకర్ ఆదివాసీ సంఘాల పక్షాన వాదనలు వినిపిస్తూ ఏజెన్సీ గ్రామాలేనని, ఇచ్చినటువంటి ఆర్డర్ ను హైకోర్టు జడ్జిమెంట్ ఉత్తర్వులను ఆదివాసి సంఘాలకు చిక్కుడు ప్రభాకర్ ఆదివాసులకు అందజేశారు. ఈసందర్భంగా చిక్కుడు ప్రభాకర్ కు ఆదివాసి సంఘాలు,తుడుందెబ్బ ఉద్యోగ యువజన సంఘాలు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ సృష్టిలో ఆదివాసి సమాజం ఎంతో వివక్షతకు గురవుతు భూమి పుత్రులుగా మూలవాసులు జీవిస్తూ అన్యాయాలకు గురై విలువైన భూములు వనరులను అడవులను కోల్పోతూ వాటినే నమ్ముకుని బ్రతుకుతు అడవులను రక్షిస్తూ జీవనం వెల్లదిస్తూ జీవనం సాగిస్తున్న అమాయక ఆదివాసులపై వారి జీవిస్తున్న ప్రాంతాలపై ఏజెన్సీ గ్రామాలు కావంటూ గిరిజనేతరులు వేసిన హైకోర్టులో పిటిషన్ ను హైకోర్టు జడ్జి కొట్టివేస్తూ గూడూరు అయోధ్య పురం ఏజెన్సీ గ్రామాలుగా తీర్పునివ్వడం,ఈ జడ్జిమెంట్ గిరిజనేతర్లకు చెంపపెట్టని,ఈ జడ్జిమెంట్లు పట్ల ఆదివాసి సమాజం అంతా ఆదివాసీల పక్షాన వాదనలు వినిపించినటువంటి అడ్వాకెట్ చిక్కుడు ప్రభాకర్కు ఆదివాసి సమాజం పక్షనా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు దొర,తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులుబొల్లి సారయ్య,ఈసం మల్లేష్ చాపల శ్రీను,కొట్టం నరేష్ అనీలు కొట్టెం సునీలు,కొట్టం సురేందర్,అల్లం కుమార్ నాగేష్, వెంకన్న పాల్గొన్నారు.

# 25 గ్రామాల్లో మారుతున్న వాతావరణం

- స్థానిక సంస్థల ఎన్నికల రంగంలో డైలమాలో కొందరు సర్పంచ్ అభ్యర్థులు...
- గ్రామాల్లో సర్వేల సందడి విత్‌డ్రాల కోసం పరోక్ష ప్రయత్నాలు..



**భీమదేవరపల్లి డిసెంబర్ 02 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ పర్వం ముగియడంతో భీమదేవరపల్లి మండలంలోని 25 గ్రామపంచాయతీలు రాజకీయ వేడెక్కాయి. ఒక్కో గ్రామంలో ముగ్గురు నుంచి ఐదుగురు, కొన్నిచోట్ల ఆ సంఖ్యను మించిన సర్పంచ్ అభ్యర్థులు రంగంలోకి దిగడంతో పోటీ రంగు మరింత ముదురుతోంది. ప్రచార వేగం పెరిగినప్పటికీ, చాలామంది అభ్యర్థులు మాత్రం పోటీలో నిలుద్దామా? వద్దా? అనే అంతర్మథనంలో చిక్కుకున్నారు.

**నామినేషన్ వేసినా మనసులో భయాలు..**

ఎన్నికల ప్రచార ఖర్చు, ఓటర్ల మద్దతు, గ్రామంలోని వర్గీకరణ, స్థానిక నాయకుల లెక్కలు%ా% ఇవన్నీ అభ్యర్థుల్ని అయోమయంలోకి నెట్టుతున్నాయి. “పోటీ చేస్తే గెలుస్తామా? లేక ఓట్ల విభజన వల్ల పరాజయం తప్పదా? అనే సందేహాలు కొందరి మదిలో బిగుసుకుపోయాయి. గ్రామాల్లో జరుగుతున్న చర్చలు అప్పుడప్పుడూ మారుతున్న వాతావరణం వారికి స్పష్టత లేకుండా చేస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు.

సర్వేలు డోర్–టు–డోర్ అంచనాలు...

తమకు పడే ఓట్ల అంచనాకు కొందరు అభ్యర్థులు స్వయంగా సర్వేలు చేపడుతుండగా, మరికొందరు తమ అనుచరులతో ఓటర్ల మనోభావాలను కలియజూస్తున్నారు. ఎవరు అనుకూలం.. ఎవరు వ్యతిరేకం? ఎవరెంత ఖర్చు చేస్తున్నారు? ఇలాంటి లెక్కలు వేసుకుంటూ ప్రచార వ్యూహాలను పునఃసమీక్షిస్తున్నారు.

**విత్‌డ్రాల కోసం గాలాలు.. పరోక్ష ఒత్తిళ్లు...**

కొంతమంది బలమైన అభ్యర్థులు తమ గెలుపుకు పోటీగా నిలుస్తున్న వారిని వెనక్కు తగ్గించే ప్రయత్నాలు ప్రారంభించారని గ్రామాల్లో పెద్ద ఎత్తున చర్చలు నడుస్తున్నాయి. కొందరికి పరోక్ష ప్రలోభాలు, మరికొందరికి రాజకీయ వాగ్దానాలు, కొందరికి ఒత్తిళ్లు.. ఇలా విత్‌డ్రా ప్రయత్నాలు ఒకవైపు గోప్యంగా సాగుతున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో యువతే గెలుపు నిర్ణయించబోతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ఓటర్లలో యువత శాతం అధికంగా ఉండటం వారే ప్రచారంలో చురుకుగా పాల్గొనడం అభ్యర్థులపై వారి అభిప్రాయాలు కొత్త దారులు చూపించడం.. ఇవన్నీ కీలకంగా మారుతున్నాయి. గ్రామ భవిష్యత్ యువత చేతిలో ఉంది. వారు ఎవరికి మొగ్గుచూపుతారో అదే గెలుపు దారి అని స్థానిక పెద్దలు, విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

**రోజుకోలా మారుతున్న గ్రామ వాతావరణం**

ఎవరు గెలుస్తారు? ఎవరు మిగతా 7లో..

## క్యూఆర్ కోడ్‌తో చారిత్రక విషయాలు



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 02 (జనం సాక్షి)**వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ కోటలో చారిత్రక కట్టడాల విశేషాలు తెలుసుకునేందుకు అనువుగా కేంద్ర పురావస్తుశాఖ అధికారులు గతంలోనే క్యూఆర్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా ఆయా నిర్మాణాల వద్ద వాటి సమాచారం పొందేలా.. క్యూఆర్ కోడ్లతో కూడిన పోల్స్ ఏర్పాటు చేస్తున్నారు. క్యూఆర్ కోడ్ను చరవాణిలో స్కాన్ చేసి.. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో కాకతీయుల చరిత్ర, ఆలయాల విశేషాలు, ప్రాచీన కట్టడాల గురించి తెలుసుకోవచ్చు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు, గూగుల్ మ్యాప్ ద్వారా లొకేషన్, వెళ్లే మార్గం, ఎంత దూరంలో ఉంది. తదితర వివరాలు తెలుసుకునేలా ఏర్పాటు చేశారు. గతంలో తాత్కా లిక క్యూఆర్ కోడ్లను పురాతన కట్టడాల నడుమ అతికించగా.. తాజాగా శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక లోహంతో తయారు చేసిన క్యూర్ కోడ్ పోలు మొదటగా కీర్తితోరణాల నడుమ బిగించారు. రష్యా విదేశీరాలు. అమెరికా విదేశీయుడు వచ్చి వరంగల్ కోటలో కేంద్ర పురావస్తుశాఖ.ఏర్పాటు చేసిన క్యూఆర్ ద్వార వరంగల్ చరిత్ర తెలుసుకుంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

**గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**చెన్నారావుపేట, డిసెంబర్ 2 (జనం సాక్షి):** మండలంలోని కందిగడ్డ తండ గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణ, గుగులోతు జాను, జోజీపేట నారాయణ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాదావత్ భరత్, అమృతండ గ్రామానికి చెందిన యువ నాయకులు బోడ భీమ్ సింగ్, లావుడియా రమేష్ లు బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ ల ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్, ములుక సాంబయ్య కవి, చెన్నారావుపేట మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, అంద్ర బాలజోజి, సాదు నర్సింగరావు, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, గుగులోతు స్వామి నాయక్, ప్రభాకర్, రాస మల్ల సతీష్, గొడిశాల సురేందర్, కంకల రాజు, కంది గడ్డ తండా గ్రామ అధ్యక్షులు మాలోతు పాప, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్

### త్వరగా కొనుగోలు చేయాలని పలు సూచనలు



**కాటారం డిసెంబర్ 2 ( జనం సాక్షి ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కొత్తపల్లి, చింతకాని, రేగులగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అకస్మికంగా పరిశీలించారు. మంగళవారం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరాతీశారు. తూకం విధానం, తేమ కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా పౌర కార్యక్రమంలో సరఫరాల అధికారి కిరణ్ కుమార్, కాటారం తహసీల్దార్ నాగరాజు వ్యవసాయ అధికారులు పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## ఓసి టు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

### సింగరేణి జీఎంకు భూనిర్వాసితుల వినతి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం సింగరేణి ఓసీ టు కింద భూములు కోల్పోయిన బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డికి భూబాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి సింగరేణి ఓపెన్ కాస్ట్ 2లో ఆకుదారివాడ, ఫకీర్ గడ్డ, హనుమాన్ నగర్, మదీనా కాలనీ, శాంతినగర్ కాలనీలకు చెందిన రైతుల ఇండ్లు, భూములు పోయాయని, తమ కాలనీలు డేంజర్ జోన్ పరిధిలో ఉన్నాయని, తమ కాలనీవాసులకు నష్టపరిహారం చెల్లించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి సింగరేణి యాజమాన్యం చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో గత నెల 29న ఓపెన్ కాస్ట్ 2 ను ముట్టడించడం జరిగిందని, ఈ సందర్భంగా సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, ఈ వారం రోజుల్లో సింగరేణి సిఎండి బలరాం నాయక్ తో చర్చించి తమ సమస్యకు పరిష్కారం చూపుతానని చెప్పడంతో వెనుతిరిగి పోవడం జరిగిందన్నారు. ఈ విషయమై కాలనీవాసులు మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. త్వరలో నష్టపరిహారం చెల్లించకుంటే తమ సమస్యకు పరిష్కారం చూపించకపోయినట్లయితే ఓపెన్ కాస్ట్ 2 ప్రాజెక్టును నిరవధికంగా బందు చేయిస్తామని భూనిర్వాసితుల తరుపున ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బుర్ర అనిల్ గౌడ్, బుర్ర మనోజ్ గౌడ్, సెగ్గం శంకర్, బుర్ర రాజయ్య గౌడ్, ఆముదాల రమేష్, బుర్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు నామినేషన్ల స్వీకరణ సామాగ్రి పంపిణీ

**10 గ్రామాలలో నామినేషన్ స్వీకరణ కేంద్రాల ఏర్పాటు**

**నేటి నుండి కొనసాగనున్న ఎన్నికల నామినేషన్ల పర్వం**

**చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి వెంకట శివానంద్**



**చెన్నారావుపేట, డిసెంబర్ 2 (జనం సాక్షి):** ఎన్నికల అధికారులకు నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన సామాగ్రిని మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్ పంపిణీ చేశారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు బుధవారం నుండి ఈనెల 5వ తేదీ శుక్రవారం వరకు మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. 30 గ్రామాల సర్పంచ్, 258 వార్డు స్థానాలకు ఈనెల 17వ తేదీన జరగనున్న ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించడానికి చెన్నారావుపేట, ఖాదర్ పేట, అమీనాబాద్, జల్లి, లింగగిరి, బోజేరువు, పాపయ్యపేట, ఉప్పరపల్లి, కోనాపురం, ఎల్లయ్యగూడెం 10 క్లస్టర్ గ్రామాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ గ్రామాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారన్నారు. అలాగే జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద ఎన్నికల విధులను నిర్వర్తిస్తారని తెలిపారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులకు నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, షాదాబ్, టైపిస్ట్ రజిత, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గురిజాల మాజీ సర్పంచ్ మృతి

### నివాళులర్పించిన పలు రాజకీయ పార్టీల నాయకులు



**చెన్నారావుపేట, డిసెంబర్ 2 (జనం సాక్షి):** అనారోగ్యంతో గురిజాల గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు ఎల్లయ్య(56) అనారోగ్యంతో మృతి చెందాడు. మండలంలోని ఉమ్మడి గురిజాల గుంటూరు పల్లె గ్రామ శివారు భీమ్లా నాయక్ తండా కు చెందిన ఎల్లయ్య 2013 నుండి 2018 వ సంవత్సరం వరకు ఉమ్మడి గురిజాల గ్రామ టిడిపి సర్పంచ్ గా పనిచేశారు. అనంతరం టిడిపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గురిజాల గ్రామ సర్పంచ్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. సర్పంచ్ పదవి అయిపోయే ముందు గ్రామపంచాయతీలో రూ.8 లక్షల రూపాయలను మిగులు బడ్జెట్ గా చూపించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఎల్లయ్యకు భార్య రుక్మిణి, కుమారుడు శశి కుమార్, కుమార్తె గౌతమిలు ఉన్నారు. మాజీ సర్పంచ్ ఎల్లయ్య మృతి చెందడంతో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఉమ్మడి గురిజాల గ్రామస్తులు అతని మృతదేహం పై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, డిసెంబర్ 2 (జనం సాక్షి):** బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, అమీనాబాద్ గ్రామానికి చెందిన అమ్మ రాజేష్ ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. రాజేష్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఆయన అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే అతని ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, కడారి సాయిలు, ములుక సాంబయ్య కవి, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం పట్టపగలే 'వెలుగుతుంది'

### నియంత్రణ లేక వృధా అవుతున్న గ్రామపంచాయతీ సొమ్ము

### నిర్లక్ష్యపు వైఖరిలో పంచాయతీ అధికారులు



**మంగపేట డిసెంబర్ 02(జనంసాక్షి)**గ్రామంలో నెలకొల్పిన వీధిలైట్లు నిరంతరం రాత్రి, పగలు అనే తేడా లేకుండ 'నిర్లక్ష్యం పట్టపగలే' వెలుగుతున్న రీతిలో మండలంలోని కొత్త మల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం దర్శనమిస్తుంది. అసలే గత రెండు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలలో నిధుల సమస్యతో సతమతమవుతున్న తరుణంలో ఇలా రాత్రి పగలునే తేడా లేకుండా నిరంతరం వీధిలైట్లు వెలగడం వలన గ్రామపంచాయతీ సొమ్ము వృధా పాలువుతుంది అని గ్రామస్తులు ఆరోపించారు. వీధిలైట్లను ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు కూడా కనీసం వీధిలైట్లను ఆన్, ఆఫ్ చేసే విధానాన్ని అమలు చేయకపోవడంతో నిత్యం వీధిలైట్లు రాత్రి, పగలు అనే తేడా లేకుండా వెలుగుతున్నాయని ఆ సందర్భంలో విద్యుత్ లైట్లు వెలగకుండా పూర్తిగా పనికి రాకుండా పోతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఇలా నిత్యం వీధిలైట్లు వెలగడంతో కరెంటు వృధా కావడమే కాకుండా ఆ భారం కాస్త గ్రామపంచాయతీ పైనే పడుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి లైట్లకు నియంత్రణ విధానాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ వృధా కాకుండా గ్రామపంచాయతీపై పడేటువంటి అదనపు సొమ్ము వృధా కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరారు.

# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ



**నడికూడ, డిసెంబర్ 2 (జనం సాక్షి):**హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలో రేపటి నుండి రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడతలో భాగంగా మండలంలోని గ్రామాలలో నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఎంపీడీవో రామ రామ కృష్ణ తెలిపారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీ సర్పంచ్, 138 వార్డు సభ్యులకు ఈనెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. 6న నామినేషన్ల పరిశీలన, 7వ తేదీన అప్పీల్ ,8న తిరస్కరణ, 9వ తేదీన నామినేషన్ ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మండలంలో 6 క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరించబడతాయని, కంటాత్మకూర్ క్లస్టర్ పరిధిలో కంటాత్మకూర్, ధర్మారం, రామకృష్ణాపూర్, కౌకొండ క్లస్టర్లో కౌకొండ, సర్వాపూర్ నడికూడ పరిధిలో నడికూడ, ముస్త్యాలపల్లి ,చౌటుపర్తి, రాయపర్తి పరిధిలో రాయపర్తి, నర్సక్కపల్లి, పులిగిల్ల క్లస్టర్ లో పులిగిల్ల ,వరికోల్ ,చర్లపల్లి క్లస్టర్ పరిధిలో చర్లపల్లి నార్లాపూర్ గ్రామాల నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు.

# నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

## మండల ఎంపీడీవో క్రాంతికుమార్



**మల్హర్,డిసెంబర్02(జనంసాక్షి)**స్థానిక ఎన్నికల్లో భాగంగా మాలహర్ రావు మండలంలో తేది 3 నుంచి 5 వరకు మూడవ విడత ఎన్నికల స్వీకరణకు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంపీడీవో క్రాంతికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 15 గ్రామపంచాయతీలకు నామినేషన్ల స్వీకరణకు 5 క్లస్టర్లను ఎంపిక చేశామని తెలిపారు. క్లస్టర్ల వారిగా గుర్తించిన గ్రామాలు ఆయా క్లస్టర్లలో నామినేషన్లను దాఖలు చేసుకోవాలని సూచించారు. సర్పంచులతో పాటు వార్డుసభ్యులు నామినేషన్ దాఖలు చేయాలన్నారు. తాడిచెర్ల క్లస్టర్ జీపీ బిల్డింగ్ లో తాడిచెర్ల, మల్లారం,చిన్నతూ%శీ%డ్ల గ్రామాలు. పెద్దతూండ్ల క్లస్టర్ జిపి బిల్డింగ్ లో పెద్దతూండ్ల,అడ్వాలపల్లి,దుబ్బపేట గ్రామాలు. కొయ్యుర్ క్లస్టర్ ఎమ్మార్సీ బిల్డింగ్ లో కొయ్యుర్, రుద్రారం,ఎడ్లపల్లి గ్రామాలు.వళ్లెంకుంట క్లస్టర్ జీపీ బిల్డింగ్ లో వళ్లెంకుంట,ఇప్పలపల్లి, కొండంపేట గ్రామాలు. ఆన్ సాన్ పల్లి క్లస్టర్ జీపీ బిల్డింగ్ లో ఆన్ సాన్ పల్లి, మల్లంపల్లి, నాచారం గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యు ల అభ్యర్థులు నామినేషన్లు వేసుకోవాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు సమయపాలనను పాటించి నామినేషన్లు స్వీకరించే అధికారులకు సహకరించాలని సూచించారు.

# నేటి నుండి గ్రామాలలో నామినేషన్ల స్వీకరణ

### 30 గ్రామాల సర్పంచులు, 258 వార్డు స్థానాలకు నామినేషన్లు

### చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్



**చెన్నారావుపేట, డిసెంబర్ 2 (జనం సాక్షి):** గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లను నేడు బుధవారం నుండి 5వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్ తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 30 గ్రామాలలో రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మూడో విడత సర్పంచ్ ఎన్నికలు డిసెంబర్ 17న నిర్వహించనున్నట్లు తెలిపారు. 30 గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు, 258 వార్డుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికలలో అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించడానికి 10 క్లస్టర్ గ్రామాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్నారావుపేటలో చెన్నారావుపేట, జోజిపేట నారాయణ తండా, అక్కల్ చెడ గ్రామాలు, ఖాదర్ పేటలో ఖాదర్ పేట, తిమ్మరాయిని పహాడ్, గొల్లపల్లె గ్రామాలు, అమీనాబాద్ లో అమీనాబాద్, పత్తి నాయక్ తండ, సూర్యాపేట తండా, గొల్లభామ తండా గ్రామాలు, జల్లిలో జల్లి, శంకరం తండా, బాపునగర్ గ్రామాలు, లింగగిరిలో లింగగిరి, తోపనగడ్డ తండా, కందిగడ్డ తండా గ్రామాలు, భోజేరువులో బోజేరువు, పుల్లయ్యబోడు తండా గ్రామాలు, పాపయ్య పేటలో పాపయ్యపేట, అమృతండా, ధర్మ తండా గ్రామాలు, ఉప్పరపల్లిలో ఉప్పరపల్లి, జీడిగడ్డ తండా గ్రామాలు, కోనాపురంలో కోనాపురం, కాల్ నాయక్ తండ, లింగాపురం గ్రామాలు, ఎల్లయ్యగూడెంలో ఎల్లయ్యగూడెం, బోడ మాణిక్యం తండా, చెరువుకొమ్ము తండా, 16 చింతల తండా గ్రామాల అభ్యర్థులు నామినేషన్లను వేయాలన్నారు. నేడు బుధవారం నుండి 5వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. 6వ తేదీన స్క్రూటినింగ్, 9వ తేదీన విత్ డ్రా, పోటీ చేసే అభ్యర్థుల పబ్లికేషన్, గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్నికలు(పోలింగ్) జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని సూచించారు.

## రెండు లక్షల ఎల్ఓసి అందజేసిన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 02 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘణపూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకుడు పోన్నం రాజయ్య కుమారుడు పోన్నం రంజిత్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ ని సంప్రదించగా వెంటనే స్పందించి పొన్నం రాజయ్య కుమారుడు పోన్నం రంజిత్ చికిత్స నిమి త్తం 2 లక్షలరూపాయల ఎల్ వో సి ఇవ్వడం జరి గింది. అడిగిన వెంటనే 2 లక్షల రూపాయల ఎల్ ఓ సి ఇచ్చిన బండ ప్రకాష్ ముదిరాజ్ గారికి ముదిరాజ్ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు .ఈకార్య క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ముదిరాజ్ యుత్ మాజీ అధ్యక్షుడు పెసరు సారయ్య, మాజీ యంపిటిసి గోనెల ఉపేందర్, ముదిరాజ్ మహాసభ మండల ఉపా ధ్యక్షుడునాయకులు పిట్టల మల్లేష్, ఊరడి శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోకో రన్నింగ్ ఉద్యోగుల నిరాహారదీక్ష

**బెల్లంపల్లి, డిసెంబర్ 2, (జనంసాక్షి)**బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏఐఎల్ఆర్ఎస్ ఆధ్వర్యంలో లోకో రన్నింగ్ ఉద్యోగులు మంగళవారం సామూహిక నిరసన దీక్ష చేపట్టారు. రన్నింగ్ సిబ్బంది పని గంటలు తగ్గించాలని, వారాంతపు విశ్రాంతి ఇవ్వాలని, బయట స్టేషన్ విశ్రాంతి (8o2) గంటలు అమలు చేయాలని, హెడ్ క్వార్టర్ విశ్రాంతి ( 16o2) గంటలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఏఐఎల్ఆర్ ఎస్ ఏ) బ్రాంచ్ కార్యదర్శి రవీంద్రర్ రామ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు ఏకే మోరే, నాగేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





## ఒకే పార్టీ అభ్యర్థులు ఇద్దరు

### అయోమయంలో కార్యకర్తలు

**బెల్లంపల్లి, డిసెంబర్ 2, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు బరిలో దిగటంతో కార్యకర్తలు అయోమయం చెందుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ మాతృమూర్తి బొమ్మెన శ్రీమతి దేవి సోమవారం నాడు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆశీస్సులతో నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించి భారీ ర్యాలీతో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. కాగా మంగళవారం రోజు తాజామాజీ సర్పంచ్ భర్త తోట శ్రీనివాస్ పటేల్ సైతం అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆశీసుస్సులతో నామినేషన్ దాఖలు చేస్తున్నానని ప్రకటించి భారీ జనసందోహం మధ్య డప్పు చప్పుళ్లతో, టపాకాయలు కాలుస్తూ నామినేషన్ దాఖలు చేయడంతో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయం చెందారు. అసలు అభ్యర్థి ఎవరు? ఎవరికి వారు తానే అంటే తానే అంటూ అభ్యర్థులుగా ప్రకటిం చుకొని భారీ ర్యాలీతో నామినేషన్లు వేయడంతో అసలు పార్టీ అభ్యర్థిగా ఎవరి వైపు తిరగాలో అర్థం కాని పరిస్థితి కార్యకర్తల్లో నెలకొంది. ఒకవేళ ఒక వైపు ప్రచారం చేస్తే మరో వైపు బద్నామ్ కావాల్సి వస్తుందని, ఇద్దరి పోటీతో ప్రతిపక్షానికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందేమోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ నుంచి మాజీ సర్పంచ్ అస్మా ఇబ్రహీం భర్త ఇబ్రహీం పోటీలో ఉండటంతో త్రిముఖ పోరు తప్పేలా లేదు. త్రిముఖ పోరుతో నెన్నెల మండల కేంద్రం రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

## డ్రైనేజీ నిర్మాణ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోండి

**పరకాల, డిసెంబర్ 2 (జనం సాక్షి):**పరకాల పట్టణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ కాల్వల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున బిజెపి నాయకులతో కలిసి పరకాల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ సైడ్ కాలంలో నిర్మాణంలో నాణ్యత లేదని, కరెంటు స్తంభాలను తొలగించకుండానే కాలువ మధ్యలో ఉంచి నిర్మాణం చేపట్టడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘ పురుషోత్తం, కుక్కల విజయకుమార్, మిడిదొడ్డి నరేష్, దార్న సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నల్లగుంట సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి నామినేషన్



**ములుగు/వెంకటాపూర్,డిసెంబర్02(జనం సాక్షి):**మంగళవారం రోజున లక్ష్మీదేవిపేట క్లస్టర్లో నల్లగుంట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా శ్రీదేవి మరియు 10 మంది వార్డు సభ్యులు జవాజి రాజమ్మ, సాద రమేష్,మందల సృజన,పొనగంటి రవి,భూక్యా శంకర్,బానోత్ కవిత,బల్ల చంద్రయ్య,ఇటీకాల సుమలత,మోరె లింగస్వామి ,ఇను ముల రాజేష్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా భారీ జన సందోహంతో వెళ్ళి నామినేషన్స్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నిత్యం ప్రజలలో ఉండి ప్రజా సమస్యలకు కృషి చేసే వ్యక్తులను గుర్తించాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు.మహిళకు ఉచిత బస్సు,ఆరోగ్య శ్రీ రూ.10లక్షలకు పెంపు, రూ.500కు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సన్నాలకు రూ.500 బోనస్,పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,రైతు రుణమాఫీ,కొత్త రేషన్ కార్డులు,వరుస నోటిఫికేషన్ లతో ఉద్యోగ నియామకాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో అధికార పార్టీ అభ్యర్థులకు ప్రజలకు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సీనియర్ నాయకులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నుండి అరుణాచలం బయలుదేరిన ఆర్టిసి బస్సు



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్02,(జనంసాక్షి)** నిర్మల్ డిపో నుండి అరుణాచలం యాత్ర బస్సు బయలుదేరింది ,మంగళవారం నిర్మల్ నుండి బయలుదేరి మరుసటి రోజు ఉ!! కాణిపాకం వర సిద్దివినాయకుణ్ణి దర్శించుకొని అరుణాచలం వెళ్తుంది.అరుణాచలం లో దర్శనం గిరి ప్రదక్షిణ చేసుకొని 4 తేదీ రోజు తిరుపతి చేరుకుంటుంది.5 తేదీ రోజు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం బయలుదేరి 6 వ తేదీ జోగిలాంబాను దర్శనం చేరుకొని నిర్మల్ కు చేరుకుంటుంది.డిసెంబర్ 3 వ తేదీ రోజు అరుణాచలం లో కార్తీక జ్యోతి వెలుగుతుంది కావున నిర్మల్ మండలం అక్కాపూర్ గ్రామం నుండి 35 మంది ప్రయాణికులు ఈ బస్సును బుక్ చేసుకోవడం గమణార్థం ఇలాగే ఏ గ్రామానికైనా 30 మందికి పైగా ప్రయాణికులు ఉంటే మీరు కోరుకున్న బస్సు సౌకర్యం కలిపిస్తామని డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి



**బెల్లంపల్లి, డిసెంబర్ 2, (జనంసాక్షి)** సార్వత్రిక సాధారణ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యం లో ప్రశాంత వాతావ రణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ అన్నారు. మంగళవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన తాండూర్, అచలాపూర్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు ఎన్నికల నియమావళి ప్రకారం ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే వీడియోలను తీసి పెట్టవద్దని, అలాంటివి మాదృష్టికి వస్తే గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తమ సిబ్బందికి సహకరించాలన్నారు. స్వేచ్ఛాయుత పద్ధతిలో ప్రతి ఒక్కరు ఓటు వేయాలని పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వంద శాతం పోలింగ్ కు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆయన వెంట తాండూర్ సీఐ దేవయ్య, ఎస్సై కిరణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో హరీష్ రావు దిట్ట

**ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరాధరమైన ఆరోపణలు**
**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి**
**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 02 ( జనం సాక్షి ) :** బీఆర్ఎస్ నాయకుల మీద వచ్చే ఆరోపణల నుండి ప్రజల దృష్టి మరల్చుడానికే బిఆర్ఎస్ పార్టీ, హరీష్ రావు, కేటీఆర్ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించా రు.చిల్పూర్ మండలం పల్లగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వందల ఎకరాల భూములు, వందల కోట్ల ఫాం హౌస్ లు ఉన్నాయని కావాలనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ అంచనాలను 1100 కోట్ల నుండి 1700 కోట్లకు పెంచారాని కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు సమాధానంచెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో దిట్ట అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తూనే ఉందని తెలిపారు.కవిత చేస్తు న్న ఆరోపణలపై బిఆర్ఎస్ నాయకులు అందరూ ప్రజ లకు సమాధానం చెప్పాలని అన్నారు.బీజేపీ ప్రభుత్వా నికి, ప్రధాని మోడీకి బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం ఇష్టం లేదని విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానంచేసి బిసి రిజర్వేషన్ల బిల్లు ను కేంద్రానికిపంపిస్తే పట్టించుకోవడంలేదని ఆరోపించా రు. కేంద్రప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోధిం చి 9వ షెడ్యూల్ లో చేర్చితేనే బిసి రిజర్వేషన్ల అమలు సాధ్యమనితెలిపారు.దీనిని బీసిసంఘాలనాయకులు, ప్రజలు గమనించాలని సూచించారు. ఇదంతా తెలిసి కూడా కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టించేందు కు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.ఇతర పార్టీల అభ్యర్థు లు గెలిస్తే గ్రామాల అభివృద్ధి కుంటు పడుతుందని అధికారంలోఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగెలిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులు తీసుకువచ్చానని అన్నారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,రత్నాకర్ రెడ్డి, సాదం రాజయ్య, పేరాల సుధాకర్, సంజీవ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**పరకాల, డిసెంబర్ 2 (జనం సాక్షి):** పరకాల పట్టణం లోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పరకాల పట్టణ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముం దుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం అయ్య ప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పరకాల, శాయం పేట, ఆత్మకూరు, హనుమకొండ, నడికూడ మండలాల నుండి భారీ సంఖ్యలో చేరుకున్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించి, పూర్ణచారి కుటుంబాన్ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గురు, కన్న స్వాములు అయ్యప్పలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తజన సందోహంతో హరిహర క్షేత్రం పుణ్యక్షేత్ర వాతావరణాన్ని సంతరించుకుంది.

## అనారోగ్యంతో బాధపడుతున్న పాత స్నేహితుడికి తోటి విద్యార్థుల ఆర్థిక సహాయం



**భీమదేవరపల్లి డిసెంబర్ 02( జనం సాక్షి)**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మంగళవారంముల్కనూరు గ్రామానికి చెందిన మాడుగుల బిక్షపతి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా ఆయనకు సహాయం చేయడానికి 1986%-%87 విద్యా సంవత్స రంలో ముల్కనూరు హైస్కూల్లో కలిసి చదువుకున్న స్నేహితులు ముందుకు వచ్చారు.తమ పాత స్నేహాన్ని స్మరించుకుంటూ బాధలో ఉన్న తమ తోటి విద్యార్థికి అండగా నిలుస్తూ మొత్తం 25,000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు.బిక్షపతి త్వరగా కోలుకో వాలని కోరారు. స్నేహితుల నుంచి లభించిన ఈ సహాయం బాధపడుతున్న బిక్షపతికి ఎంతో ఉపశమనంగా మారిందని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంజి రాజమౌళి, గిరబోయిన కొమురయ్య,మాడుగుల శ్రీనివాస్,చిదురాల శ్రీనివాస్,సంపత్,ప్రభాకర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో 41 రోజుల పాటు అన్నదానం



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 02 (జనం సాక్షి)**నగరంలోని రంగశాయిపేట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహా అన్నదాన కార్యక్రమం అడుప వేణు గురుస్వామి ఆధ్వర్యంలో 41 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన కార్యాలయ,వంటశాల బాధ్యతలను (తాళాలను) ఆలయ కమిటీ సభ్యులు వేణు గురుస్వామికి అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతిరోజు వందమంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించబడునని, అన్నదానానికి వచ్చే అయ్యప్ప మాలధారులు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు ఆలయానికి వచ్చి టోకెన్ తీసుకొని వెళ్ళగలరని తెలిపారు. తద్వారా 100కు పైగా వచ్చే స్వాములకు కూడా భిక్ష ఏర్పాటు చేసే వీలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కేడల జనార్ధన్, కొల్లూరి యోగానంద్, వలపదాసు కృష్ణ, ఆలయ అర్చకులు శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానేరు బ్రిడ్జి మందు బాబులకు అడ్డా

**మల్హర్,డిసెంబర్ 02(జనంసాక్షి )**మండల కేంద్ర మైన తాడి చర్ల గ్రామము సరి హద్దు ఐన మానేరు బ్రిడ్జి మందుబాబులకు అడ్డాగా మారింది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, ప్రయాణికులు, రాకపోకలు సాగిస్తున్నా మానేరు బ్రిడ్జి మందుబాబులకు అడ్డా మారడంతో ప్రయాణికులు భయబ్రాంతులు చెందుతున్నారు.బ్రిడ్జి పై తాగి పారేసిన బీర్ సీసాలు, ఖాళీ మందు బాటిల్లు దర్శనం ఇస్తున్నాయి.చీకటి పడగానే మందుబాబులు సిట్టింగ్ వేస్తూ ఉన్నారు.రెండు జిల్లాల సరిహద్దు గా ఉన్నా మానేరు బ్రిడ్జి పై నుంచి తాడిచర్ల, మంథని కి మంథని నుంచి తాడి చర్ల, మల్లారం, పెద్ద తూండ్ల వరుకు నిత్యం ప్రయాణం చేస్తారు.రాత్రి వేళలలో ప్రయాణికులు భయబ్రాంతులు చెందుతున్నారు.



# చలో ఢిల్లీ కార్యక్రమంలో బీసీల సత్తా ఏంటో చూపాలి



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 2 (జనం సాక్షి) :** బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తూ నాటకాలాడుతున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలపై బీసీ జేఏసీ యుద్ధభేరి మోగించింది. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో హన్మకొండలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ లు హాజరై చేలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆ రెండు పార్టీలపై ఆయన యుద్ధం ప్రకటించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీల బీసీ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, బీసీ సమాజం ముందు రెండు పార్టీలను దోషులుగా నిలబెడతామన్నారు. బీసీ రిజర్వేషన్లు వచ్చుడో, కాంగ్రెస్ బిజెపి, పార్టీలను భూస్థాపితం చేసుడో అనే విధంగా ఉద్యమ కార్యాచరణను రూపొందించినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పటికైనా జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభలతో పాటు, స్థానిక సంస్థల కోటాలో, విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లను కల్పించాలని ఆయన కాంగ్రెస్, బిజెపి పార్టీలను డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ కార్యక్రమంతో బీసీ సమాజమంతా తమ గర్జనను వినిపించేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేయిర్ కు శివునిపల్లి హై స్కూల్ విద్యార్థి



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 02 ( జనం సాక్షి ) :**జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్ లో శివునిపల్లి హై స్కూల్ విద్యార్థి అజ్మీర జగన్ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపికయ్యాడని ఇంచార్జి హెచ్ఎం కే ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ గైడ్ టీచర్లు ఎం యాదగిరి, శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఆటోమేటిక్ కార్ పార్కింగ్ ఎగ్జిబిషన్ ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అజ్మీర జగన్ ను ఇన్చా ర్జ హెచ్ఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జగన్ ను సన్మానించారు.జగన్ రాష్ట్ర స్థాయిలో కూడా రాణించా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు శ్రీనికాంత్, లక్ష్మీప్రసాద్, ఎం వసంత కుమారి, కృష్ణవేణి, ఫకీర్ దాస్,జి. రవి,రాధాకృష్ణ,సర్వర్ భాషా, శ్రీదేవి, సురేఖ, ఉమారాణి, శర్మ, నలిని బాయ్, రజని, కే రవి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన

## జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 2 (జనం సాక్షి) :**గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మంగళవారం పరిశీలించారు.ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి, పెద్ద పెండ్యాల క్లస్టర్ల పరిధిలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు పరిశీలించారు. రెండో విడత నామినేషన్ల స్వీకరణలో రెండు రోజులపాటు, ఈరోజు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను జిల్లా ఎన్నికల పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో హెల్ప్ డెస్క్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, సూచనలు చేశారు.

# సైబర్ నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)** :సైబర్ నేరాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం విద్యార్థులందరితో సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కళాశాల విద్యార్థులు, విద్యార్థినులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో కొనసాగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రతి రోజూ సుమారు రూ. 2 వేల కోట్లు సైబర్ మోసాల రూపంలో నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. దీనికి నివారణ, ప్రజల్లో అవగాహన



పెంపునే ప్రధాన మార్గమని తెలిపారు. విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంపు ద్వారా తమ కుటుంబాలు, పరిసరాల్లోని ప్రజలను కూడా అప్రమత్తం చేయగలరని పేర్కొన్నారు. రకరకాల యాప్ ల పద్ధతుల ద్వారా నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నందున ఏ అనుమానాస్పద లింకులు లేదా ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 కు కాల్ చేయాలని, అలాగే ఎన్ సిఆర్ పి పోర్టల్ %www. cyberc rime. gov .in% లో ఫిర్యాదు చేయగలిగితే సంబంధిత పోలీస్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సత్యనారాయణ, టౌన్ సీఐ నరేష్‌తో పాటు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామచంద్ర గూడెం సర్పంచ్ ఏకగ్రీవం



**బచ్చన్నపేట డిసెంబర్ 2 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్న పేట మండలంలోని కొన్నే క్లస్టర్ లోని రామచంద్ర గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బొందుగుల వినోద్ కుమార్ నామినేషన్ వేయగా ఆయనకు ప్రత్యర్థి లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని 8 వార్డులకు 8 నామినేషన్ లే రావడంతో వారికి ప్రత్యర్థులు ఎవరూ లేకపోవడంతో వారిని కూడా ఏకగ్రీవం చేశారని అన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు(వేశాలపల్లి, పెద్దకుంటపల్లి)లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ



**చిట్యాల, డిసెంబర్ 02( జనం సాక్షి ):** మండల కేంద్రానికి చెందిన కోడేల సమ్మయ్య, కల్వ చర్ల కృష్ణ మూర్తి అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ తొలి శాసనసభపతి శాసనమండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి వారి పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,గ్రామపుర ప్రముఖులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న బోయినపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి కోకో రాష్ట్రస్థాయి కి ఎంపిక




**ఏటూరునాగారం,డిసెంబర్ 02(జనంసాక్షి).** మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న సిహెచ్ మాసయ్య కోకో క్రీడల్లో ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి కోకో క్రీడల్లో 17 సంవత్సరాల విభాగంలో పతంగి భువనగిరి జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో నవంబర్ 23, 24, 25, తేదీల్లో నిర్వహించిన క్రీడల్లో టి డబ్ల్యూ (ఏ హెచ్ ఎస్ )విద్యార్థి ఎస్ శ్రీకాంత్ పదవ తరగతి, సిహెచ్ మాసయ్య 8వ తరగతి ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ఆడి అత్యంత ప్రతిభ కనబరిచినందుకు గాను సిహెచ్ మాసయ్య ఎనిమిదవ తరగతి విద్యార్థిని సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఎస్జీఎఫ్ఐ నేషనల్ లెవెల్ లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అయోధ్యలో జాతీయస్థాయి కోకో పోటీల్లో పాల్గొననున్నారు.గౌట్ టీ డబ్ల్యూ ఏ హెచ్ ఎస్ చిన్నబోయినపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈసం రమేష్, పిడి వెంకటేష్, పిటి రమేష్, డిప్యూటీ వార్డెన్ నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిహెచ్ మాసయ్యను విద్యార్థిని అభినందించారు.

## డీసీసీ అధ్యక్షులుగా నియామకపత్రం అందుకున్న కర్ణాకర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి డీసీసీ అధ్యక్షులుగా బట్టు కర్ణాకర్ మంగళవారం నియామకపత్రం అందుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలోఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ జనరల్ సెక్రెటరీ దుదిల్ల శీనుబాబు చేతుల మీదుగా బట్టు కర్ణాకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించినందుకు గాను, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర నేతలకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల గందరగోళం

### నేటికీ ప్రకటించని అధిష్టానం గందరగోలంలో సీనియర్ నాయకులు



**ఆత్మకూర్, డిసెంబర్ 2 (జనం సాక్షి)** :ఆత్మకూరు మండలంలోని గ్రామపంచాయతీ లో నేటి వరకు కూడా అధికార పార్టీ అభ్యర్థులను ప్రకటించకపోవడంలో జాప్యం ఏంటి అని కాంగ్రెస్ లీడర్లు అడుగుతున్నారు. అధికార పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆధ్వర్యంలో కూడా పరకాల నియోజకవర్గం నేటి వరకు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థులను ఎందుకు ప్రకటించలేదు. స్వార్థాల కోసమా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చోరువచూపి గెలుపు గుర్రాలకి టికెట్ ఇవ్వాలని కోరుకుంటున్నారు. అధిష్టానం నిర్లక్ష్యం విడిచి మండలంలోని అన్ని గ్రామాల్లో అభ్యర్థులను ప్రకటించలి. సీనియర్ నాయకులాని గౌరవించి పోటీచే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ



**మహదేవపూర్ :డిసెంబర్ 2 (జనంసాక్షి).** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో 18 జీపీ స్థానాలకు సర్పంచ్ 162 వార్డ్ స్థానాలకు నేటి బుధవారం 3 తేది నుండి అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధింత అధికారులు పూర్తి చేశారు. అలాగే మండలానికి ఆరు కస్టర్లను ఏర్పాటు చేశారు. మొదటి క్లస్టర్ అన్నారం గ్రామపంచాయతీలో అన్నారం .మద్దులపల్లి చంద్రుపల్లి. పలుగుల. 2 వ క్లస్టర్ కాలేశ్వరం గ్రామపంచాయతీలో. కాలేశ్వరం. మెట్పల్లి. కుదురుపల్లి. ఎడపల్లి. 3వ క్లస్టర్ మహదేవపూర్ గ్రామపంచాయతీలో మహదేవపూర్ .బ్రాహ్మణపల్లి. 4 వ క్లస్టర్ ఎల్కేశ్వరం గ్రామపంచాయతీలో. బెగూలుర్. ఖబొమ్మపూర్. రాపల్లికోట . ఎలిగేశ్వరం. 5 వక్లస్టర్ అంబటిపల్లి గ్రామపంచాయతీలో. అంబటిపల్లి. సూరారం. ఎన్కపల్లి .పెద్దంపేట. సంబంధిత జిపిల అభ్యర్థులు పంచాయతీ కార్యాలయాల్లో క్లస్టర్ల వారీగా ఏర్పాటుచేసిన టేబుల్ ల వద్ద సర్పంచులు వార్డుసభ్యుల సంబంధించిన డాక్యుమెంట్లను జతపరిచి నామినేషన్స్ దాఖలు చేయాలని ఎంపీడీవో రవీంద్రనాథ్. తెలిపారు

## బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

### కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్

**చెన్నారావుపేట, డిసెంబర్ 2(జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సింగర బోయిన కుమారస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. మంగళవారం అమీనాబాద్ గ్రామంలో చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కర్నూరి సంపత్ రెడ్డి, బండి బాలరాజు, సిద్ధన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ సభను జయప్రదం చేయండి



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 02(జనంసాక్షి):** సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపునకు సంబంధించి ఈ నెల 26న రామకృష్ణాపూర్ పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల సభ్యులు, కార్మికులు, కర్షకులు, సానుభూతిపరులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో జరిగే ఈ సభకు వేలాదిగా ప్రజలు తరలిరానున్నట్లు తెలిపారు.పబ్లిక్ హియరింగ్ లో సమస్యలు తెలుపాలని సూచన:ఆర్‌కేపీఓసి ఫేజ్-2 ప్రాజెక్ట్‌పై సింగరేణి యాజమాన్యం ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) నిర్వహించనున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్ వల్ల రామకృష్ణాపూర్ ప్రజలకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రాజెక్టును అడ్డుకునే ఉద్యమం చేపడతామని రామడుగు లక్ష్మణ్ హెచ్చరించారు. గతంలో ఓసీ ప్రాజెక్ట్ కారణంగా ఆర్కే%-%4 గడ్డ ప్రాంత ప్రజలు దుమ్ము, కాలుష్యం, బ్లాస్టింగ్ ప్రభావంతో ఇళ్ల పగుళ్లు, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఆ ప్రాంత ప్రజలకు నష్టపరిహారం, పునరావాసం తప్పనిసరిగా కల్పించాలన్నారు .స్థానికులకు ఉద్యోగాలకు ప్రాధాన్యం కల్పించాలని, రామకృష్ణాపూర్ ఏరియాకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలని, డీఎంఎఫ్‌టి, సిఎస్ఆర్ నిధులు ఇక్కడికే వినియోగించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొన్నదని, ఈసారి కూడా హామీలు అమలు కాకపోతే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య, నక్క వెంకటస్వామి, ఏగుడ మొండి,సిపిఐ నాయకులు ఈరవేణి రవీందర్, మామిడాల సత్యనారాయణ, బోయపోతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావుపేట సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక



**కాసిపేట డిసెంబర్ 02 (జనం సాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలంలోని ధర్మరావు పేట సర్పంచ్, రెండు వార్డులు 25 సంవత్సరాల తర్వాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి స్వంత గ్రామంలో ప్రేమ్ సాగర్ రావు గారి వర్గం సర్పంచ్ గా జుగునాక రాధ మనోజ్, ఇద్దరు వార్డు సభ్యులు, పార్వతి పద్మ పెద్దిరాజు,ఆజ్మీర శ్రీవల్లి లు ఒకొక్క నామినేషన్ వేయడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ఎన్నికకు కృషి చేసిన ఓరియంట్ సిమెంట్ కంపెనీ కార్మిక సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు గారికి గెలిచిన అభ్యర్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి



**ఖానాపూర్ డిసెంబర్ 02 (జనం సాక్షి)**గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పంచాయతీ సర్పంచులుగా గెలిపించాలని సమన్వయ కమిటీ సభ్యులు ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో సమన్వయ కమిటీ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలు తీరును వివరించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ లు రాజుర సత్యం, అంకం రాజేందర్, మాజీ జెడ్పి కోఆప్షన్ యూసుఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, పిఎసిఎస్ చైర్మన్ లు ఇప్ప సత్యనారాయణ రెడ్డి, ఆమంద శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ కడార్ల గంగ నరసయ్య, తదితరులు ఉన్నారు.



## ప్రమాదం జరగకుండా చూడాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**ఖానాపూర్ డిసెంబర్ 02 (జనం సాక్షి)** మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో మంచినీటి సరఫరా ట్యాంకు ప్రమాదకరంగా ఉందని ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత శాఖ అధికారులతో కలిసి ట్యాంకు పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యూ ఎస్ ఇ.ఇ సందీప్, డి.డి.ఇ హరిశంకర్ లతో చర్చించారు. నాణ్యత లోపించిందా ప్రమాదం బారిన ఉందా అన్న విషయాన్ని అధికారులతో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ట్యాంక్ పరిస్థితి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ట్యాంక్ నాణ్యత లోపించినట్లయితే ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపీఓ రత్నాకర్ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ.ఇ కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

## పద్దెనిమిదేళ్లు వయస్సు పై పడిన అమ్మాయిలకు మాత్రమే పెళ్లిళ్లు చేయాలి

**ఖానాపూర్ రూరల్ 2 డిసెంబర్ (జనం సాక్షి):**పద్దెనిమిదేళ్లు వయస్సు పై బడిన అమ్మాయిలకు మాత్రమే పెళ్లిళ్లు చేయాలి ఖానాపూర్ స్రీ శిశు సంక్షేమ శాఖ సి డి పి ఓ సరితా అన్నారు.మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మిషన్ శక్తి ద్వారా భేటీ బచావో భేటీ పడవో కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మహిళలు సరైన అవగాహన లేకపోవడం తో 18 ఏళ్ల లోపు మహిళలకు వివాహాలు తల్లిదండ్రులు చేస్తున్నారు అని అన్నారు.అలా వివాహాలు చేయడం చట్టపరమైన తప్పు కాబట్టి తల్లిదండ్రులు పద్దెనిమిదేళ్లు వయస్సు పై బడిన అమ్మాయిలకు మాత్రమే వివాహం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు సి డి పి ఓ శ్రీలత,ఎమ్ పి డి ఓ రమకాంత్, మున్సిపల్ కమిషనర్మిషన్ శక్తి సవిత,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థికి తేలుకాటు...

పెద్దవంగర, డిసెంబర్02 (జనం సాక్షి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఓ విద్యార్థికి తేలు కాటు వేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండల కేంద్రంలో ఎక్స్ రోడ్డు పాఠశాల లో జరిగింది. ఉపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపిన వివరాలు పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న మంగళపల్లి మనీశ్వర్ మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాల ఆవరణంలో ఉన్న క్రమంలో తేలు కాటు వేయడం జరిగిందన్నారు. కాటు వేసిన తేలిన వెంటనే గమనించి తీరును చంపడంతో విద్యార్థిని చికిత్స నిమిత్తం వెంటనే పాఠశాల ఉపాధ్యాయుడు సత్యనారాయణ కుటుంబ సభ్యులకు సమాచారం అందించి హుటా హుటిన తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## 25 గ్రామాల్లో మారుతున్న వాతావరణం

వెనక్కు తీసుకుంటారు? ఎవరు లెక్కలు మార్చుకుంటారు? గ్రామాల్లో ప్రతిరోజూ కొత్త రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటుండటంతో ఓటర్ల నాడిని పట్టుకోవడం కష్టంగా మారిందని విశ్లేషకుల అభిప్రాయం. ఒకవైపు గెలుపు ధీమాగా ముందుకు సాగుతున్న అభ్యర్థులు.. మరోవైపు డైలమాలో ఉన్న నాయకులు.. ఇలా గ్రామ రాజకీయాలు ఏ దిశలో సాగుతాయో మరికొన్ని రోజుల్లోనే స్పష్టత రానుంది.

## నేటి నుండి మూడో విడత నామినేషన్లు షురూ

ఈ నెల 3 నుండి 5 వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని, 6న నామినేషన్ల పరిశీలన, 5 గంటల తరువాత నిర్ధారిత నామినేషన్ల జాబితా ప్రకటన, 7న అపీల్స్, 8న పరిష్కారం, 9న మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ, అదే రోజున 3 గంటల తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందని తెలిపారు. మొదటి దశకు ఈ నెల 11న, 2వ దశకు 14న, 3దశకు 17న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున మధ్యాహ్నం 2 గంటల తరువాత పటిష్ట బందోబస్తు మధ్య ఓట్లు లెక్కింపు కార్యక్రమం చేపడతామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ 3 దశల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్, లెక్కింపు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## సత్తనపల్లి వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ హమ్మద్



ఖానాపూర్ రూరల్ 2 డిసెంబర్ (జనం సాక్షి) : ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామంలోని వాటర్ ట్యాంక్ ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ హమ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ట్యాంక్ పిల్లర్లను పరిశీలించిన ఆయన ట్యాంక్ శిథిలావస్థకు చేరుకునే దిశలో ఉన్నందున ప్రమాదం జరగక ముందే దీని పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్ డబుల్ ఎస్ ఈ ఈ సందీప్,డి ఈ ఈ హరి శంకర్,ఏ ఈ కృష్ణకుమార్,ఎమ్ పి ఓ రత్నాకర్ రావు, ఉన్నారు.

## అయూబ్‌కి నియామకపత్రం అందజేసిన మహేష్ కుమార్ గౌడ్



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 2 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన నూతన జిల్లా అధ్యక్షులకు గాంధీ భవన్‌లో ఏఐసీసీ జాబితా ప్రకారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమి తులైన మహమ్మద్ అయూబ్ నియామకపత్రం అందుకున్నారు. తనను వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, విశ్వనాథన్, సచిన్ సావంత్, రాష్ట్ర రథసారథి మహేష్ కుమార్ గౌడ్‌లకు అయూబ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, తూర్పు శాసనసభ్యులు కొండా సురేఖ, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అలాగే పూర్వ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, ఇతర నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై బాధ్యత ఉంచిన పార్టీ నాయకుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతికూలతలను అధిగమిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలందరికీ అండగా ఉంటానని మహమ్మద్ అయూబ్ హామీ ఇచ్చారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రం, పోలింగ్ స్టేషన్ల పరిశీలన



టేకుమట్ల డిసెంబర్ 02 (జనంసాక్షి) : భూపాలపల్లి ఎలక్షన్ అబ్జర్వర్ ఐఏఎస్ ఫణీంద్ర రెడ్డి టేకుమట్ల మండలంలో ఎలక్షన్ ప్రక్రియను పరిశీలించారు. టేకుమట్ల క్లస్టర్ లో నామినేషన్స్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి నామినేషన్ వేయడానికి వచ్చినటువంటి అభ్యర్థులతో వారి యొక్క ప్రాబ్లమ్స్ ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారు ఏమీ ప్రాబ్లమ్స్ లేవు అని తెలుసుకోవడం జరిగినది మరియు స్టేజి – 1 ఎలక్షన్స్ ఆఫీసర్తో కూడా మాట్లాడటం జరిగినది పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అన్ని సక్రమంగా బాగున్నాయని చెప్పారు. ఆయన వెంట తహసిల్దార్ విజయలక్ష్మి , ఎంపీడీవో పనస అనిత ఎంపీఓ గౌడ సురేష్ సంబంధిత క్లస్టర్ పంచాయతీ సెక్రెటరీ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోతుల సమస్యను తీర్చే నాయకుడిని గెలిపించండి

**అమంద శంకర్ కోతుల నివారణ ఉద్యమకర్త**



ఖానాపూర్ డిసెంబర్ 02 (జనం సాక్షి) : మండలంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో కోతుల సమస్యను తీర్చే అభ్యర్థులకే ఓటు వేయాలని కోతుల నివారణ ఉద్యమకర్త అమంద శంకర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కోతులతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఏ ఒక్క రాజకీయపార్టీ నాయకులు కోతుల సమస్య తీర్చడానికి ముందుకు రాలేదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో పార్టీలు బలపరుస్తున్న అభ్యర్థులను ఓడించాలని, కోతుల సమస్యను తీర్చే నాయకుడిని గెలిపించాలని అన్నారు. ఎన్నికలలో కోతుల సమస్య ప్రధాన ఏజెండా అయినప్పుడే ప్రభుత్వాలు కోతుల సమస్య గురించి ఆలోచిస్తాయని కోతుల సమస్య తీరడానికి ఈ ఎన్నికలు నాంది కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మానుకోటలోనే రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను నిర్మించాలి



**జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వినతిపత్రం అందజేస్తున్న టిపిజేఏసి,టీజేఎస్ నాయకులు.**

గూడూరు,డిసెంబర్ 02(జనంసాక్షి): మహబూబాబాద్ ప్రాంతానికి రైల్వే శాఖ ద్వారా మంజూరైనరైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మానుకోటలోనే నిర్మించాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అయన క్యాంప్ కార్యాలయంలో టిపిజేఏసీ, టీజేఎస్ నాయకులు వినతిపత్రం పత్రం అందజేశారు. ఈసందర్భంగా హుస్సేన్ నాయక్ స్పందిస్తూ ఈ ప్రాజెక్టు కోసం గత కొంతకాలంగా పనిచేస్తున్నామని ఇక్కడే నిర్మించుటకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలను అడ్డుకొని మానుకోటలనే నిర్మించుటకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిజేసి,టిజెఎస్ బాధ్యులు మైస శ్రీనివాసులు, డాక్టర్ డోలి సత్యనారాయణ, షేక్ జానీ,బి రవీందర్ లు పాల్గొన్నారు.

## గురుకులం సదుపాయాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 2 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినులకు వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు భోజనం వడ్డిస్తుండగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వేలేరు తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి శివారు చెరువులో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి పట్టణంలోని జవహర్ నగర్ కాలనీ శివారు బొబ్బుగడి చెరువులో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయాడా.. లేక ఎవరైనా హత్య చేసి పడేశారా.. లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆకుపచ్చ టీషర్టు, నలుపు రంగు లోయరు, ఎరుపు కలర్ ఫుల్ డ్రాయర్, చేతికి రెండు వరుసల దేవుని దండ కలిగి ఉన్న మృతుని వయసు సుమారు 40 నుండి 50 సంవత్సరాల మధ్యలో ఉంటుందని, తెలుపు గడ్డము, తెల్లటి తల వెంట్రుకలు కలిగి ఉన్నాడని, బ్రౌన్ కలర్ సాక్సులు ధరించి ఉన్నాడని ఎవరైనా గుర్తు పడితే ఈ 8712658120, 8712658121, 8712658142 నెంబర్లకు తెలియజేయాలని భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి కోరారు.

## ఇనగాలకు నియామక పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ అధిష్టానం



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 2 (జనంసాక్షి) : మంగళవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హనుమకొండ జిల్లా నూతన డీసీసీ అధ్యక్షులుగా నియామకమైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జనగాం డీసీసీ అధ్యక్షులు లకావత్ ధనవంతి, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భూక్య ఉమ పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి నిలిచి పోకుండా చూడాలి

**ఏఐటీయూసీ నాయకులు**



బెల్లంపల్లి, డిసెంబర్ 2, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గనిలో బొగ్గు ఉత్పత్తి నిలిచి పోకుండా చూడాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి శాంతిఖని గనిని సందర్శించారు. శాంతిఖని గనిలో గత 25 రోజుల నుంచి బొగ్గు ఉత్పత్తి నిలిచి పోవడం కారణాలను తెలుసుకున్నారు. గనిలో పని ప్రదేశంలో రక్షణ చర్యలు పరిశీలించారు. గని లోపల దిగి బొగ్గు ఉత్పత్తి త్వరితగతిన ప్రారంభించాలని గని అధికారులను కోరారు. ఉత్పత్తికి సంబందించిన సూచనలు చేశారు. ఆయన వెంట శాంతిగని మైన్ ఫిట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి, కాశీపేట – 2 పిట్ సెక్రటరీ శ్రీనివాస్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంతెన రమేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ పొట్ల రాయలింగు, మైన్స్ కమిటీ సభ్యుడు దాడి రమేష్ ఉన్నారు.